

ఘనంగా రెవిన్యూ దినోత్సవం

విశాలాంధ్ర -యస్ .రాయవరం : మండలంలోని రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఎస్ .రాయవరం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రెవిన్యూ దినోత్సవ సందర్భంగా తహసిల్దార్ జె .రమేష్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేసి రెవిన్యూ సిబ్బందికి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెవెన్యూ శాఖలో సేవలు అందించడం ఎంతో అదృష్టమని ప్రజలకు నేరుగా సేవలు చేసే శాఖ రెవిన్యూ అని పేర్కొన్నారు .అనంతరం తహసీల్దార్ ను రెవిన్యూ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నీరజ ,ఆర్ఐ మణికంత, విఆర్వోలు నూకరాజు ,గోపి తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రా వద్దు - ఉద్యోగ ఆంధ్ర ముద్దు

నిరుద్యోగ భృతి, నిరుద్యోగ సమస్యలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి
ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక నెహ్రూ చౌక్‌లో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చేపట్టిన నిరుద్యోగ భృతి ఉద్యోగాల కోసం దరఖాస్తుల సేకరణ కార్యక్రమం అనకాపల్లిలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలు 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని లేకుంటే 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చాక నామమాత్రానికి 16,300 డీఎస్సీ పోస్టులు మాత్రమే విడుదల చేసి లక్షల మందిని నిరుద్యోగులుగా మిగులుస్తున్నారు అని అన్నారు. వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 36 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి 75% స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక విలవిల్లాడుతుంటే యోగాంధ్రా పేరుతో రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో విద్యాసంస్థలు మూసివేసి ఆ బడి బస్సులలో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు మూడు రోజులు పాటు యోగాంధ్ర కోసం సెలవులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని విమర్శించారు యోగాంధ్ర వద్దని ఉద్యోగాంధ్ర ముద్దని అన్నారు తక్షణమే ఇలాంటి ప్రచార కార్యక్రమాలు కాకుండా యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులందర్నీ కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వేమల కన్నబాబు. వియ్యపు రాజు. జిల్లా సహాయ కార్యదర్శ జి ఫణీంద్ర కుమార్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు. పి బాబ్జి. సింహాద్రి. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయలు, మండలలు, జిల్లా కేంద్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణరావు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె.లావణ్య, జిల్లా యోగాంధ్ర సమన్వయ అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమతో కలిసి శనివారం ఉదయం సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారన్నారు. అదే సమయంలో జిల్లా వ్యాప్తంగా మండల, మున్సిపాలిటీ, వార్డు/ గ్రామ సచివాలయాలు పరిధిలో ముందుగా గుర్తించి నమోదు చేసిన 4,698 వేదికలలో 8 లక్షల మంది యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ, వార్డు సచివాలయాల సుబ్బంది, స్వయం సహాయక బృందం సభ్యులు, ఉపాధి హామీ పథకం కూలీలు, ఆశ వర్కర్లు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, సాధారణ ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేసి యోగాంధ్ర కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఇంత వరకు యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి సుమారు 7, 72, 812, మంది పేర్లను నమోదు చేసుకున్నారన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనర్లుకు, పాల్గొన్నవారికి సర్టిఫికెట్ అఫ్ ఎక్సలెన్స్, పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత అధికారులు అందరు అప్రమత్తమత్తతో వ్యవహరించి అనకాపల్లి జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె.లావణ్య, జిల్లా యోగాంధ్ర సమన్వయ అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రామ, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపాల్ కమీషనర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23న ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 23న అనకాపల్లిలో నిర్వహిస్తున్నామని మండల సీపీఐ కార్యదర్శి గొర్లె దేవుడి బాబు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రజానాట్యమండలి సభ్యులు తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. శనివారం కె.కోటపాడులో దేముడుబాబు మాట్లాడుతూ ప్రజల కోసమే కళలు ఏర్పాటయ్యాయని, వాటి లక్ష్యాన్ని నిర్దేశం చేసుకొని నిరంతరంగా ప్రజలను జాగృతం చేసే సంస్థ ప్రజానాట్యమండలి అన్నారు. నిజాం రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజానాట్యమండలి తమ ఆటపాటల ద్వారా పీడిత ప్రజల్లో చైతన్యం నింపి పోరాటాలకు ఉసిగొల్పిందన్నారు. ప్రజానాట్యమండలి 1943లో ప్రారంభించబడి ఎన్నో ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. ఈనెల 25న మహాసభ ఏర్పాటుకు ముందుగా నిర్ణయించడం జరిగిందని, ఆరోజు రాష్ట్ర స్థాయి నాయకులకు వేరొక కార్యక్రమాలు ఉన్నందున ముందుగా 23న ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కళాకారులు యువకులు ఈ మహాసభల్లో పాల్గొనాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడి బాబు, రెడ్డి అప్పలనాయుడు, దమ్ము ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులచే యోగ ఆకృతి

విశాలాంధ్ర - యస్ .రాయవరం : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని చిన్నగుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు యోగ చేస్తూ యోగ అనే పేరు తో ఆకృతిగా ఏర్పడ్డారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.శకుంతల, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

విశాలాంధ్ర - చోడవరం: ప్రకృతి వ్యవసాయ విధానంలో బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వలన పంటలకు ఎంతో మేలని జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి సి.హెచ్.లచ్చన్న అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ మొదలవుతున్న తరుణంలో శుక్రవారం కండేవల్లి గ్రామంలో కొంతమంది రైతులతో బీజామృతంతో విత్తన శుద్ధి చేయించడం జరిగింది. ప్రతి ఒక్క రైతు బీజామృతంతో వరి విత్తనాలు శుద్ధిచేసి నారు మడులు వేసుకోవడం

వలన పంటలకు విత్తనం నుండి మరియు భూమి నుంచి సంక్రమించే తెగులు కారకాలను నివారించి పంటకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. దీనివలన రైతుకు ఖర్చు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానములను రైతు సోదరులందరూ తప్పకుండా ఆచరించవలసిందిగా కోరారు. ఏదైనా నారు వేసే ముందు విత్తన శుద్ధి తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలం సన్ని బాబు, రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ, తానాం జిల్లా పరిషత్ పాఠశాలలను జనసేన పార్టీ మండలం ఉపాధ్యక్షులు వర్రి పరదేశి నాయుడు, వెన్నెల నరసింహారావు ప్రత్యేక అధికారి (ఎన్ఆర్ఈజీఎస్) సరోజినీతో కలిసి శుక్రవారం సందర్శించారు. శనివారం విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు కల్పించే సదుపాయాల గురించి ఆరాతీశారు. అక్కడ జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా చూడాలని కోరారు. తాగునీరు సదుపాయం కల్పించాలని సూచించారు. విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, బస్ డ్రైవర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మరలమ్మ తల్లి ఆలయానికి స్టీల్ హుండీ వితరణ

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు పెదనాయుడుపాలెం గ్రామంలో శ్రీ మరలమ్మ తల్లి అమ్మవారు ఆలయానికి స్థానిక సబ్బవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆధ్వర్యంలో ఒక స్టీల్ హుండీ శుక్రవారం వితరణ చేశారు. అమరావతి సర్కిల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్ పిలుపుమేరకు దివంగత నేత కార్మిక నేత కీర్తిశేషులు కామ్రేడ్ తారకనాథ్ 21వ వర్ధంతి సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శ్రీ మరలంతల్లి ఆలయానికి అనకాపల్లి రీజియన్ మేనేజర్ బికే మహా పాత్ర, అనకాపల్లి రీజియన్ రీజినల్ సెక్రటరీ పైలా ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఒక స్టీల్ ఉండి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత తారకనాథ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్రం నలుమూలల సేవా కార్యక్రమాలు జరుగుతాయి అని, దానిలో భాగంగా ఈరోజు సబ్బవరం, పెద్దనాయుడు పాలెం గ్రామంలో ఉన్నటువంటి లిమార్లమాంబ అమ్మవారిలి ఆలయంలో ఈరోజు 200 మందికి అన్నదాన కార్యక్రమం మరియు దేవాలయానికి కమిటీ వారికి ఒక హుండీ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ గారు, పృథ్వి, లోకల్ సెక్రటరీలు మురళి, కళ్యాణ్ నరేష్, తిరుపతిరావు,మహేష్ ,గౌరీ ,అమర్ ,సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - యలమంచిలి: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నేడు విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి యలమంచిలి మండలంతో పాటు రాంబిల్లి, ఎస్ రాయవరం, నక్కపల్లి,

పాయకరావుపేట మండలాల నుంచి సుమారు 3000 మంది విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ అరుణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులందరికీ యలమంచిలి పట్టణంలోని 14 ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలో, కళాశాలలో రాత్రి బస ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి బస అనంతరం శనివారం ఉదయం 2 గంటలకి బస్సుల ద్వారా విశాఖపట్నంలో జరిగే యోగ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లనున్నారని అన్నారు.

22న కేడీ పేటలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో మేజర్ పంచాయతీ ఎఎల్ పురం గ్రామంలో ఈ నెల 22న చెక్క వెంకట పద్మావతి కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చెక్కా సంతోష్, ఎక్కల నాగేశ్వరరావు, కసుమంచి నానాజీ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చెక్కా సంతోష్ మాట్లాడుతూ ఈనెల 22న ఆదివారం విశాఖపట్నం ఓమ్ని హాస్పటల్ డాక్టర్ జనరల్ ఫిజీషియన్ లగుడు నరేష్ ఉచిత చికిత్స నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిలో బీపీ షుగర్ బరువు ఈసీజీ టెస్టులు ఉచితంగా చేపడతాయని తెలిపారు. కావున పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సందర్భంగా కోరారు.

చలో యోగాంధ్రకు 59 బస్సులు

విశాలాంధ్ర - నక్కపల్లి: విశాఖ నగరంలో నేటి ఉదయం జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి నక్కపల్లి మండలం నుంచి 59 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. 27 బస్సులను పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం, 30 బస్సులు హెటెరో ఉద్యోగులు, సిబ్బంది కోసం, ప్రజాప్రతినిధుల కోసం 2 బస్సులను ఏర్పాటు చేశారు. ఇవి గాక కొంతమంది సొంత వాహనాలు, కార్లలో కూడా విశాఖ యోగాంధ్ర కార్యక్రమానికి తరలివెళ్తున్నారు. మండలం నుంచి సుమారు 3 వేల మందిని విశాఖ తరలిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి ఈ బస్సుల్లో పలువురు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు విశాఖ తరలివెళ్లారు. నక్కపల్లిలో ఎంపీడీవో డీ సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి, ఎంఈవో కె.నరేశ్, వేంపాడు. ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రఘు, యోగాంధ్ర బస్సు సర్వీసులను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, వెలగా శ్రీను, గింజాల శ్రీను,పల్లా రాంబాబు,కె.కనకరావు, శివ రామకృష్ణ పాల్గొన్నారు.

వెంకటపతిరాజు చెరువులో మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామ సమీపంలో ఉన్న వెంకటపతిరాజు చెరువులో గుట్టు చప్పుడు కాకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ 100 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అక్కడికి వచ్చి గురువారం రాత్రి మట్టి తవ్వకాలు అడ్డుకున్నారు. జెసిబి, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. గతంలో కూడా వెంకటపతిరాజు చెరువులో మట్టి తవ్వకాలు జరగడమే కాకుండా, చెరువుకు చుట్టుపక్కల ఉన్న చెట్లు నరికి వేశారని సర్పంచ్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. చెరువుల్లో మట్టి తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, తవ్వకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కృష్ణ ప్రసాద్ కోరారు.

కొంగసింగి వైసీపీ గ్రామ అధ్యక్షుడిగా కొంకిపూడి రమణ

విశాలాంధ్ర - గొలుగొండ: వైసీపీ కొంగసింగి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొంకిపూడి రమణను నియమించడం జరిగిందని గ్రామ కమిటీ ఇన్చార్జ్ పరవాడ కవి తెలిపారు. నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆదేశానుసారం పలు విభాగాలకు అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొంకిపూడి రమణ, గ్రామ మహిళా అధ్యక్షురాలుగా మణి, యువజన విభాగం పోలిపల్లి మల్లిబాబు, రైతు విభాగం అధ్యక్షుడుగా కసవరాజు పోతు రాజును ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరంతా పంచాయతీ స్థాయిలో వైసీపీ పూర్వ వైభవానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పరవాడ కవి అన్నారు. ఈ కార్యక్రమంలో కసవ రాజు సత్యనారాయణ, కసవరాజు బాబురావు, జి.నాని వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన చైర్మన్ ప్రగడ

విశాలాంధ్ర - అచ్యుతాపురం : అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరులు, ఐటీ మంత్రి నారా లోకేష్ ను విశాఖపట్నం విమానాశ్రయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , యలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

యోగా జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: అంతర్జాతీయ యోగ దినోత్సవం, యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల క్రీడా మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా శిక్షకురాలు లలిత ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు విడతలుగా జరిగిన ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు చొప్పున 6నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యత, దైనందిన జీవితంలో ఒక ముఖ్య భాగంగా మలచుకోవలసిన ఆవశ్యకతల గురించి సవివరంగా చెప్పారు. సూర్య నమస్కారాలు, యోగాశనాలు ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు.

ఆసనాలతోనే ఆరోగ్యం: యోగా గురువు



విశాలాంధ్ర - చోడవరం: యోగ ఆసనాల తోటే ఆనందకరమైన ఆరోగ్యం సంప్రాప్తిస్తుందని చోడవరం పతంజలి యోగ శిక్షణా కేంద్రం గురువు పుల్లేటి సతీష్ తెలియజేశారు. ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరికీ యోగ లక్ష్యంతో చోడవరంలో 2000 సంవత్సరంలో యోగా కేంద్రాన్ని స్థాపించి 24 సంవత్సరాల నుండి ఇప్పటివరకు 50,000 మంది విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ప్రజలకు ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో యోగాపై అవగాహన కల్పించి సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్దుటకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. చోడవరం పరిసర ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులను జిల్లా, రాష్ట్రీయ, జాతీయ అంతర్జాతీయ విజేతలుగా తీర్చిదిద్దుతూ చోడవరం ప్రాంతానికి యోగ ద్వారా మంచి పేరు తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. యోగశాస్త్రం ప్రకారం 80 లక్షల ఆసనాలు ఉన్నాయని తెలియజేస్తూ యోగా అనేది 8 సంవత్సరాల నుండి బాలల నుండి 80 సంవత్సరాలు పైబడి పెద్దవారి వరకు యోగాను నేర్చుకోవచ్చునని తెలుపుతూ ఈ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పండగలా నిర్వహిస్తున్న భారత ప్రధాని మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంట యోగ విద్యను అభ్యసించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పతంజలి యోగా శిక్షణ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సతీష్ తెలియజేశారు.

NARSIPATNAM MUNICIPALITY

TENDER NOTICE

Roc.No.448/2020/E1 Dated: 20.06.2025

Narsipatnam Municipality inviting the following Tenders on ‘e’ - procurement platform under VMRDA Grand and Municipal General Funds

S.No	Grant name and No works	Tender calling	Total value	Download Starting Date & Time	Download Ending Date & Time
1	03 works (General Funds)	1st call (Short)	Rs.5.35 Lakhs	21-6-2025 by 10.00 AM	27-6-2025 by 4.30 PM
2	08 works (General Funds)	4th call	Rs.13.75 Lakhs	21-6-2025 by 10.00 AM	27-6-2025 by 4.30 PM
3	02 works (VMRDA Grant)	5th call	Rs.6.00 Lakhs	21-6-2025 by 10.00 AM	27-6-2025 by 4.30 PM

For details logon to https://tender.apeprocurement.gov.in/ contact No: 9494189575, 7702495544

Sd/e J.Surendra, Commissioner
Narsipatnam Municipality

విశాలాంధ్ర ▸ అనకాపల్లి
పేజి : 2
శనివారం 21, జూన్ 2025

డా.అంబేద్కర్ గురుకులాలలో 6, 7, 8, 9 తరగతుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర- సబ్బవరం: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, అమరావతి వారి ఆధ్వర్యంలో నడపబడుచున్న విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాలలో 11 డా బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో 4 బాలురు మరియు 7 బాలికలు పాఠశాలల్లో 2025-2026 విద్యా సంవత్సరమునకు గాను 6,7,8 మరియు 9 తరగతులలో మిగిలియున్న సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు స్వీకరించబడునని ఉభయ జిల్లాల గురుకులాల సమన్వయకర్త యన్. రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. 6,7,8 మరియు 9 తరగతులలో ఖాళీల వివరాలు దేవరాపల్లి, గొలుగొండ, సబ్బవరం, శ్రీకృష్ణాపురం 4 బాలుర గురుకులాల్లో 6 వ తరగతి లో ఎస్ సి -60, బీసీ -6, ఒ సి -1. 7 వ తరగతి లో ఎస్ సి-34, బి సి -1, ఒ సి -1. 8 వ తరగతి లో ఎస్ సి -24, బి సి -1, ఒ సి -1. 9 వ తరగతి లో ఎస్సి-26, ఒ సి -2. మరియు బాలికల కొరకు నక్కపల్లి, మేఘాద్రిగెడ్డ, కోనాం, నర్సీపట్నం, తాళ్ళపాలెం, కొక్కిరాపల్లి, సి ఒ ఈ మధురవాడ 7 బాలికల గురుకులాల్లో 6 వ తరగతి లో ఎస్ సి -32, బి సి -4, ఒ సి -4. 7 వ తరగతి లో ఎస్ సి -32, ఒ సి-1. 8 వ తరగతి లో ఎస్. సి -5, బీసీ -2. 9 వ తరగతి లో ఎస్ సి -9, బి సి -2. ఆసక్తి కలిగిన బాలురు మరియు బాలికలు ఏ పాఠశాలలో ప్రవేశం కోరుకుంటున్నారో ఆయా సంబంధిత పాఠశాలలకు దరఖాస్తులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, కులధృవీకరణ పత్రము మొదలైనవి జతచేయవలెను. ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు దరఖాస్తులు సంబంధిత పాఠశాలల్లో సమర్పించవలెను. పై తరగతులలో ప్రవేశము కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు తేది 25 న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగును. బాలికల ప్రవేశ పరీక్షా సెంటర్ డా. బి. ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, తాళ్ళపాలెం నందు, బాలుర ప్రవేశ పరీక్షా సెంటర్ డా. బి.ఆర్. డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, శ్రీకృష్ణాపురం నందు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రమునకు ఒక గంట ముందుగానే హాజరు కావలెనని తెలిపారు. మిగిలిన వివరములకు జిల్లా హెల్ప్ లైన్ నెం.0891-2799641 ను సంప్రదించాలని కోరారు.

రెండో రోజు కొనసాగిన అమలాపురం గ్రామస్తులు నిరసన.!

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి మండలం అమలాపురం గ్రామానికి చెందిన శ్రీ కనక మహాలక్ష్మి సాగర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కు 1994లో ఆనాటి ప్రభుత్వం వేంపాడు సర్వే నంబర్లు 410/4, 417, 418లలో 43 ఎకరాల 15 సెంట్లు భూమి లీజుకు ఇవ్వడం జరిగింది. ఆనాటి నుంచి అమలాపురం గ్రామానికి చెందిన మత్యకారులు ఆ భూములపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం వారు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటుకు ఈ భూమిని సేకరిస్తున్నారు. ఈ భూములకు నష్ట పరిహారం చెల్లించాలని ఇప్పటికే రెవెన్యూ అధికారులను, ఏపీఐఐసీ అధికారులను, ప్రజాప్రతినిధులను పలు దఫాలు కలిసి విన్నవించుకున్న సమస్య పరిష్కారం కానందున గురువారం నుండి అమలాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు ఇతర ప్రజలు బల్క్ డ్రగ్స్ కంపెనీలు కొరకు రోడ్డు వేస్తున్న సొసైటీ భూముల్లో రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో టెంట్ వేసుకొని నిరసన తెలియజేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అక్కడే వంటావార్పు చేసుకుని భోజనాలు చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. వారు చేస్తున్న ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, ఎం. రాజేష్ లు నిరసన లో పాల్గొని మద్దతు ప్రకటించారు. వెంటనే ప్రభుత్వ స్పందించి మత్స్యకారుల సొసైటీ భూములకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. రాంబిల్లి, ఎస్. రాయవరం మండలాల్లో నిర్మిస్తున్న ఎన్ఏఓబి నిర్మాణ సందర్భంగా మత్స్యకార సొసైటీ భూములకు నష్ట పరిహారం చెల్లించడం జరిగింది. అదేవిధంగా 2016 ఆనాడు కలెక్టర్ గా ఉన్న సమయంలో ఉన్న యువరాజు మత్స్యకార సొసైటీ భూములకు భూసేకరణలో భూములు సేకరిస్తే నష్ట పరిహారం చెల్లిస్తామని మినిట్స్ లో పొందుపరచడం జరిగిందని ,అదేవిధంగా అమలాపురం మత్స్యకారులు వేట చేసుకుని జీవిస్తున్న ఉప్పుటేరును బల్క్ డ్రగ్స్ నిర్మాణ పనులు సందర్భంగా మూడు ప్రాంతాల్లో ప్రస్తుతం మూసి వేయడం జరిగిందని , దీని కారణంగా ప్రస్తుతం మత్స్యకారులు ఉప్పుటేరులో వేట చేసుకునే అవకాశం లేక తీవ్రంగా ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ గారు, రాష్ట్ర హెూం మంత్రి గారు స్పందించి అమలాపురం గ్రామస్తుల సొసైటీ భూములకు నష్టపరహారం చెల్లించాలని ఉప్పుటేరును మూసి వేయడం వల్ల ఉపాధి కోల్పోయిన కారణంగా భూ సేకరణ సందర్భంగా ఉపాధి కోల్పోతున్న సందర్భంగా 2013 భూ సేకరణ చట్ట ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతారావు ,కృష్ణ ,రాజు, సూరిబాబు, అప్పలరాజు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -అచ్యుతాపురం : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రామన్నపాలెం నాయకులు అన్నారు . శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో స్వర్గీయ అడిగార్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థంగా శ్రీ విష్ణు హాస్పిటల్ , సురక్ష హెల్త్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు . ఈ వైద్య శిభిరంలో డాక్టర్ అడిగార్ల సుధీర్ , డాక్టర్ మౌనికా , డాక్టర్ సందీప్ , డాక్టర్ సత్య , డాక్టర్ జగదీష్ , డాక్టర్ వెంకట్ 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు . అంతే కాకుండా దంత , దవడ సమస్యలకి, చర్మ , జుట్టు తదితర సమస్యలకు పరీక్షలు చేసి మందులు అందజేసి సూచనలు , సలహాలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడుబాబు , ఎంపీటీసీ లాలం శ్రీను , మాజీ ఎంపీటీసీ బాబు , వైసీపీ నాయకులు నాయుడుబాబు , కైట్స్ స్కూల్ రెడ్డి గణేష్ , ప్రసన్న , సన్ రైస్ డైగ్నోస్టిక్స్ సోంశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

మూడు గ్రావెల్ ట్రాక్టర్లు, జెసిబి స్వాధీనం

విశాలాంధ్ర -యస్ .రాయవరం :మండలంలో ఉప్పారాపల్లి గ్రామ సమీపంలో గ్రావెల్ తరలిస్తున్న మూడు టాక్టర్ల ,ఒక జెసిబి ను స్వాధీనం చేసుకున్నారు . ఎస్సై ఏ .విభూషణరావు అందించిన వివరాల ప్రకారం గ్రావెల్ తరలిస్తున్నట్లు సమాచారం తో తమ సిబ్బందితో వెళ్లి వాటిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. దీనికి సంబంధించి మైన్స్ కు పంపడం జరిగిందన్నారు.

నేడు అనకాపల్లిలో మధ్యాహ్నం 12 తర్వాతే మంచి నీటి సరఫరా

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. శేఖర్

విశాలాంధ్ర - అనకాపల్లి: యోగాంధ్ర సందర్భంగా అనకాపల్లి జోన్ లో మంచినీటి సరఫరాను నేడు అనగా శనివారం మధ్యాహ్నం 12 గంటల తరవాతే చేయబడుతుందని మంచి నీటి విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. శేఖర్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు మంచినీటి సరఫరా జరిగేదని అయితే 21 శనివారం మాత్రం మధ్యాహ్నం 12 గంటలకు తర్వాత సరఫరా చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని అనకాపల్లి జోన్ ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

యోగాంధ్రకు తరలి వెళ్లిన నాయకులు విద్యార్థులు

విశాలాంధ్ర -యస్ .రాయవరం : విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి విద్యార్థులు నాయకులు తరలి వెళ్లారు శుక్రవారం సాయంత్రం మండలంలోని ఎస్. రాయవరం అడ్డరోడ్డు ప్రాంతాల నుంచి బస్సుల్లో విశాఖపట్నంకు ప్రయాణమయ్యారు. ఎస్ రాయవరం లోని బస్సులో వెళ్తున్న వారికి తహసిల్దార్ జె. రమేష్ బాబు శు భాకాంక్షలు తెలిపి పంపించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, వినపాత్రుని సూర్యనారాయణ, కర్రీ శ్రీనివాసరావు ,సుంకర శ్రీను, ముప్పిన శ్రీను ,రొంగలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ అధికారులకు చట్టాలపై అవగాహన అవసరం

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం: రెవిన్యూ అధికారులు చట్టాలపై అవగాహన కలిగించుకొని ప్రజలకు మెరుగైన సేవలనందించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. రిటైర్ అయిన ఉద్యోగుల అనుభవాలను తెలుసుకొని సమర్థతను పెంచుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఆడిటోరియంలో రెవిన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. క్రమ శిక్షణ తో, చిత్త శుద్ధితో పని చేస్తే ఉన్నతాధికారుల నుండి, ప్రజల నుండి ప్రసంశలు అందుకుంటారని, వృత్తిపరమైన సంతృప్తి లభిస్తుందని తెలిపారు. ప్రధానంగా యువ ఉద్యోగులు పలు అంశాల పై అవగాహన పెంచుకొని వారి నైపుణ్యాలను మేరుగు పరచుకోవాలని దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా అటెండర్ నుండి డిప్యూటీ కలెక్టర్ల వరకు రిటైర్ అయిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు ఆశయ్య, రాం మోహన్ రావు, విశ్రాంత డి.ఆర్.ఓ గణపతి రావు, రెవిన్యూ అసోసియేషన్ ప్రతినిధులు తాడ్డి గోవింద , మాజీ ప్రతినిధులు పెడాడ జనార్ధన్ రావు, రెవిన్యూ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో అధికారులపై సభ్యులు ధ్వజం

విశాలాంధ్ర - వేపాడ : - చేసిన పనులకు బిల్లుల చెల్లించకుండా జాప్యం చేయడంపై సర్వ సభ్య సమావేశంలో మండల అధికారులుపై సభ్యులు ధ్వజమెత్తారు.మండలంలోని శు క్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు కలుగజేసుకొని పనులు చేసి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ బిల్లులు చెల్లించకపోవడంపై ఆంతర్యం ఏమిటి అని ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ సమాధానం చెప్పాలని సభ్యులు ధ్వజమెత్తారు. అలాగే సోంపురం ఎంపీటీసీ కలుగజేసుకొని బోరు బావులు తవ్వించడం జరిగిందని అందుకు సంబంధించి ఎస్టిమేషన్ వేయడం జరిగిందని అయినా బిల్లులు ఎందుకు చిల్లించి లేదని నిలదీశారు. ఆర్డబ్ల్యూఎస్ జె. ఈ దేవి మాట్లాడుతూ ఇప్పటివరకు తీయించిన బోరుబావులకి లైన్ ఎస్టిమేషన్ వేయడం జరిగిందని తదుపరి బిల్లులు చెల్లించేది మండల పరిషత్ అధికారులని చెప్పగా ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ కలుగజేసుకొని ఏ పనులకు అయినా చటప్రకారమే బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ఎస్టిమేషన్ కాపీలు పరిశీలించి బిల్లు చెల్లిస్తామన్నారు. అలాగే సోంపురం ఆనందపురం రహదారి అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నామని ముఖ్యంగా వేపాడ వల్లంపూడి గ్రామాల మధ్య మరి అద్వానంగా తయారైనందని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని అడుగుగా ఆర్ అండ్ బి జేఈ స్వామి మాట్లాడుతూ త్వరలో రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు.అలాగే ప్రకృతి వ్యవసాయ సభల్ సిబ్బంది మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించి వారి భూములను అభివృద్ధిపరిచేందుకు సభల సంస్థ ద్వారా నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే మైదాన ప్రాంతంలో కూడా రైతులకు భూములను బీడు భూములుగా ఉంటే వాటిని అభివృద్ధిలోకి తెచ్చి పంట భూములుగా మార్చడం జరుగుతుందన్నారు. అలాగే ఆయా శాఖల ద్వారా నిర్వహించే పనుల గురించి సమావేశంలో చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు,ఆయా గ్రామాల సర్పంచులు నిరుజోగి వెంకటరావు, మురిపిండి గంగరాజు,బోజంకి రామనాయుడు, వి వి. శర్మ,గొంప వేమన రాము,బీల రాజేశ్వరి,సుంకరి రమణమ్మ, ఎంపీటీసీలు గొంప తులసి, తొండవరపు వెంకటరమణ, ఆకులు సత్యనారాయణ, రాయవరపు రాజీవ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములు దక్కేలా చూడండి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు వినతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రీకాకుళం జిల్లా మందస మండలం చీపి గ్రామపంచాయితీకి చెందిన గిరిజనులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావును విజయనగరం క్యాంపు కార్యాలయంలో శు క్రవారం కలిసారు. చీపి పంచాయతీ పరిధిలో బెత్తుకోలలో 15 గిరిజన కుటుంబాల వారు బ్రుదారి సింగిరెలో సర్వే నెం. 35564 భూమి సాగుచేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని శ్రీకాకుళం జిల్లా గిరిజన ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మీ నారాయణ తదితరులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు సాగు చేసుకుంటున్న భూములు తమకు దక్కేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ వైద్య సహాయం కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.

రహదారులు లేకపోవడంతో త్వరిత గతిన వైద్య సహాయం పొందలేకపోతున్నామన్నారు. సాగు భూమి సమస్యతోపాటు అనేక ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్ డాక్టర్ శంకరరావుకు తెలిపారు. తమ ప్రాంతంలో పర్యటించాలని కమిషన్ చైర్మన్‌కు వారు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

చెరువు గర్భంలో సిసి రోడ్లు ఎలా వేస్తారు....

ఇరిగేషన్ జేఈ హనుమంతరావు

విశాలాంధ్ర - వేపాడ: చెరువు గర్భాల్లో సిసి రోడ్లు వేసి బిల్లులు చెల్లించమంటే ఎలా అని ఇరిగేషన్ ఏ.ఈ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ జేఈ ఆలీ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు సీసీ రోడ్లకు రూ. 2కోట్ల వరకు నిధులు విడుదల చేయడం జరిగిందని, మొదట విడతగా రూ.70 లక్షల వరకు బిల్లులు మంజూరు చేసామని ఇంకా రూ. కోటి పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా వావిలపాడు గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి కలుగజేసుకొని సీసీ రోడ్డుకు బిల్లు చెల్లించలేదని ప్రజలకు సీసీ రోడ్లు వేస్తే బిల్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.ఈ విషయమై స్పందించిన ఇరిగేషన్ జె.ఈ హనుమంతరావు మాట్లాడుతూ పంచాయతీ బాడీ మీ చేతిలో ఉందని మీకు నచ్చినట్లు తీర్మానం చేసుకొని చెరుకు గర్భంలో సిసి రోడ్లు వేస్తే ఎలా అని పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు వచ్చి పరిశీలించామని, అది చెరువులో ఉందని రెవిన్యూ అధికారులు నిర్ధారణ చేశారని అలాంటప్పుడు మమ్మల్ని నిలదీస్తే ఎలా అవుతుందని జవాబు ఇచ్చారు. అలాగే జీఓ. నెంబర్ 188 అనుసరించి ఎవరైనా చెరువు గర్భాల్లో ఆక్రమించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన ఇష్టానుసారంగా వినియోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.అలా అయితే గ్రామానికి చెందిన కృష్ణరాజు చెరువులో చెరువు గర్భంను చాలా మంది ఆక్రమించారని ఆ అక్రమణలను తొలగించాలని వావిలపాడు సర్పంచ్ బీల రాజేశ్వరి చెప్పగా అది రెవెన్యూ అధికారులు చేసే పనని రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆక్రమణలు తొలగిస్తారన్నారు.అలాగే పంచాయతీ కార్యదర్శి తీర్మానం కూడా చెరువు గర్భంలో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు రాయలేదని అలాంటప్పుడు మీరు ఎలా చెరువు గర్భంలో సిసి రోడ్డు వేశారని,ప్రజలకు అవసరం ఉందని నెపంతో చెరువు గర్భాన్ని ఆక్రమిస్తే సహించేది లేదన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఈ విషయం మా చేతుల్లో ఏమీ లేదని ఈ విషయమై జిల్లా అధికారులకు నివేదిస్తామని కరాకండిగా చెప్పేశారు.

సీతం కళాశాలలో యోగా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ వద్ద ఉన్న సీతం ఇంజనీరింగ్ కళాశాలలోఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా, యోగాంధ్రకార్యక్రమాన్ని ఓపెన్ ఆడిటోరియంలో కామన్ యోగా ప్రోటోకాల్ సెషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ (ఆయుర్వేదం, యోగా ప్రకృతి వైద్యం, యునాని, సిద్ధ, మరియు హెూమియోపతి) యొక్క దార్శనికత మరియు లక్ష్యాలకు అనుగుణంగా "సామరస్యం మరియు శాంతి కోసం యోగా" అనే థీమ్‌తో నిర్వహించబడింది ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. శశిభూషణరావు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు శారీరక మరియు మానసిక శ్రేయస్సును కాపాడుకోవడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఆయన అనేక కీలకమైన యోగా భంగిమలను విశదీకరించారు,ఈ సెషన్‌ను జిల్లా నోడల్ ఆఫీసర్ జేఎన్టీయూ జీవీ ఎన్ సతీష్‌కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు, విభాగాధిపతులు, అధ్యాపక సమన్వయకర్తలు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సత్యనారాయణ, శిక్షణ పొందిన ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి వాలంటీర్ల పాల్గొన్నారు.

24న డ్వాక్రా సదస్సును జయప్రదం చేయాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ పిలుపు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: 46వ డివిజన్ ఎల్ బి జి నగర్లో డ్వాక్రా సమస్యలపై సర్వే చేశారు అనంతరం జరిగిన సమావేశంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా మహిళలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ 24 న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు .24 న ఉదయం 10 గంటలకు ఎల్బీజీ నగర్ శ్రామిక భవన్ సిఐటియు కార్యాలయంలో సదస్సు జరుగుతుంది. కావున డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొ నాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పుణ్యవతి ,కమిటీ సభ్యులు ఎం. లక్ష్మి,కే. కుమారి, ఆర్. రామలక్ష్మి పాల్గొన్నారు.